


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 18-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10

యువత బాధ్యతగా ఉన్నప్పుడే రాష్ట్ర ఆర్థిక స్థితి


# ముందడుగు వేస్తుంది

-రాష్ట్ర ఆర్థిక స్థితి యువత భుజస్కంధాలపైనే ఉంది

- ఆర్థిక స్థితి పై జాతీయ సదస్సులో ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం

మిర్యాలగూడ, మార్చి 17,( ప్రజాజ్యోతి ):
రాష్ట్రం ఆర్థికంగా ముంద డుగు వేయాలంటేయువత తమ బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాలని, రాష్ట్ర ఆర్థిక భవిష్యత్ నిర్ణేతలు వారేనన్నారు ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం . కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డా. ఎస్. ఉపేందర్ అధ్యక్షతన ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగ%శీ%మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న "గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ %-% ప్రాస్పెక్ట్స్ అండ్ చాలెంజెస్" అనే అంశం పై జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సులో భాగంగా సోమవారం మొదటిరోజు కార్యక్రమం లో ముఖ్యవక్తగా పాల్గొన్న ఆయన సదస్సునుద్దేశించి మాట్లాడుతూ నూతన అభివృద్ధి విధానాలు, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు, మరియు ఆర్థిక సంక్షోభాల పరిష్కారాలపై ప్రసంగించారు.

6 లో..




-గ్రామాల్లో వేధిస్తున్న కూలీల కొరత

-యంత్రాలకు పెరిగిన అద్దె

-సతమతమౌతున్న అన్నదాతలు

-గతంలో ఇతర రాష్ట్రాల నుంచి యంత్రాల రాక

-వానాకాలం నుంచి తెలంగాణ రాష్ట్రం లో వేల సంఖ్యలో ట్రాక్ మిషిన్లు కోనుగోలు

-హార్వెస్టర్ (ట్రాక్)యంత్రాలకు గంటకు రూ. 3వేల500 ధర



నిడమానూరు, మార్చి17(ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో యాసంగి(రభీ)లో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమైయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలీ ధరలు అధికంగా ఉండటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు కోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో యాసంగి సీజన్ లో సుమారు వేల ఎకరాల్లో వరి పంట సాగైయింది. వరి పంటలు గత పక్షం రోజుల నుంచి కోతలు మొదలైయ్యాయి. కూలీల కొరత, పెరిగిన కూలీల ధరల కారణంగా రైతులు ఎక్కువగా హార్వెస్టర్లతోనే పంట కోయిస్తున్నారు. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలు పెంచేశారు. ప్రస్తుత సీజనులో వరి కోతకు గంటకు రూ.3 వేల నుంచి రూ.3,500 దాకా అద్దె వసూలు చేస్తున్నారు. గతేడాది యాసంగికాలంతో పోల్చితే గంటకు రూ.1000 - 1500 దాకా పెరిగిందని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడంలేదు.

మిగతా 10లో...



## సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ మార్చి 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మిగతా 4లో...

# నేటి ప్రజావాణికి 62 ధరఖాస్తులు

**ప్రజావాణి ధరఖాస్తులు త్వరితగతిన సరైన రీతిలో పరిష్కరించాలి**

**అధికారులు ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలి**

**సిబ్బంది బయోమెట్రిక్ (ఫేస్ రికగ్నయి జేషన్) ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 17(ప్రజాజ్యోతి):** ప్రజావాణి ధరఖాస్తులు సరైన రీతిలో అర్జీదారులకు సమధానమిస్తూ పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు 70-80 కిలోమీటర్ల నుండి వారి సమస్యలు చెప్పటానికి ప్రజావాణి కి వస్తున్నారు కాబట్టి ప్రతి అర్జిని పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలుపుతూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కి వచ్చేటపుడు అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న దరఖాస్తుల స్థితి ఎంతో తెలుపుతూ అబ్ స్ట్రాక్ట్ తీసుకొని రావాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని మహత్మా జ్యోతి బాపూలే భవనం లో నిర్వహించే ప్రజావాణి ధరఖాస్తులు జిల్లాలో 36 ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని శాఖల వారీగా చదివి వినిపించారు.పెండింగ్ లో ఉన్న 36 రాష్ట్ర స్థాయి ప్రజావాణి ధరఖాస్తులు,అలాగే 630 జిల్లా స్థాయి ప్రజావాణి ధరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారు.కలెక్టరేట్ సిబ్బంది అందరు పేస్ రికగ్నయిజేషన్(బయోమెట్రిక్) ద్వారా తప్పనిసరిగా ప్రతిరోజు ఉదయం 10:30 లోపు అలాగే సాయంత్రం 5:00 తర్వాత ప్రతిఒక్కరు హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నందున అధికారులు తమ శాఖ కి సంబంధించిన కార్యాలయాల మున్సిపాల్టీ, గ్రామ పంచాయతీలకి ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలని, అలాగే వివిధ శాఖల కార్యాలయాలకి సంబంధించిన బడ్జెట్ వివరాలని ట్రెజరి లో మార్చి 19 లోపు సమర్పించాలని సూచించారు.మార్చి 21 నుండి పదవతరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున స్క్వాడ్ గా పంచాయతీ రాజ్, రెవిన్యూ శాఖ అధికారులకి విధులు కేటాయించటం జరుగుతుందని అందరు విధులు తప్పకుండా నిర్వహించాలని అన్నారు.నేడు నిర్వహించిన ప్రజావాణిలో రెవిన్యూ శాఖకి 34 ధరఖాస్తులు,డి ఆర్డిఏకి 5 ధరఖాస్తులు, ఇరిగేషన్ కి 5,వ్యవసాయ శాఖ 3,మున్సిపాల్టీ 3 ధరఖాస్తులు మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరిం చాటానికి సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ డిఓ పిడి వివి అప్పారావు,డి యమ్ హెచ్ ఓ కోటాచలం,డి ఈ ఓ అశోక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి,డి టి డి ఓ శంకర్,సి పి ఓ కిషన్,ఎస్ సి వెల్ఫేర్ అధికారి లత,మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు**

**గరిడేపల్లి,మార్చి 17,(ప్రజా జ్యోతి):** ఆర్య వైశ్యులు ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కోరారు. గరిడేపల్లిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడతూ ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉండి ప్రతి రంగంలో తమ దైన శైలిలో ముందుకెళ్లి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించినప్పటికీ కొన్ని అడ్డంకులతో నిర్మాణ పనులు జరగలేదని ఆ స్థలానికి ఉన్న అడ్డంకులను తొలగించి నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం జిల్లా ఆర్యవైశ్యుల సహకారంతో కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో జిల్లా ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల కమిటీలను త్వరలోనే వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆర్యవైశ్య సంఘంలో సభ్యత్వం లేని వారు సభ్యత నమోదు చేసుకోవాలని దీనికోసం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులతో సమావేశాలు నిర్వహించి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలోని అభివృద్ధిలో ఎంతో కొంత భాగస్వామ్యాన్ని అందిస్తున్న ఆర్యవైశ్యులు తమ సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టి సహకరించాలని ఆయన కోరారు. వచ్చేనెల 13న జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కోదాడులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని ఆర్యవైశ్య కుటుంబాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతగిరి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాల్లో రాణించేందుకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఆర్యవైశ్యుల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉన్నప్పటికీ రాజకీయంగా పోటీలో నిలిచిన సమయంలో అన్ని విభేదాలను పక్కకు పెట్టి ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. రానున్నది ఎన్నికల సంవత్సరమని స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో ఏప్రాంతంలోనైనా ఆర్యవైశ్యులు రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోటీలో నిలబడితే ఆ ప్రాంతంలోని ఆర్యవైశ్యులు అందరూ సంఘటితంగా ఏర్పడి గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. రాజకీయ ఉన్నత పదవులు సాధించటం ద్వారానే సంఘం అభివృద్ధి చెందుతుందని, ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు చేయూత అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సామాజిక సేవ చేసేందుకు రాజకీయ పార్టీలు పదవులు ఒక వేదికగా నిలుస్తాయని, అటువంటి వేదికలను ఆసరాగా చేసుకుని రాజకీయంగా ఆర్య వైశ్యులు మరింతగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గంలో గరిడేపల్లి మండలానికి చెందిన 14 మందికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యవర్గంలో పదవులు పొందిన వారికి జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, నడిగూడెం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నూనె నాగన్న, గరిడేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఓరిగంటి శ్రీనివాస్, ముచ్చర్ల గోపాలకృష్ణ, గుంటూరు రాము, తాటికొండ లక్ష్మణ్, పైడిమర్రి నరసింహారావు, గోరంట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు గెల్లి సతీష్ కుమార్, వీరమల్ల రమేష్, ఓరుగంటి వీరస్వామి, గోరంట్ల సురేష్, కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్, బూరుగు శంకర్, కందిబండ కృష్ణమూర్తి, వీర వెల్లి శ్రీనివాస్ తో పాటు స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి పెద్దబాబు, గందె శ్రీనివాస్, నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు టివెన్ స్వామి, గోళ్ల సుధాకర్, ఈగ శ్రీనివాస్, పాల్గొన్నారు.


# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**రామన్నపేట, మార్చి 17( ప్రజా జ్యోతి)** మండలంలోని కొమ్మాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు సుపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకు న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎర్ర జ్యోతి బస్సు వ్యవహరించగా, జిల్లా కలెక్టర్గా కొండగడప రంజిత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా కొండగడప సాయిచంద్ తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత ను పెంపొందించవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ వెంకన్న, నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస చారి, గద్దం శ్రీనివాస్, సమరీన్ పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ ఉద్యోగాలకు ఎంపిక





**నిడమనూరు, మార్చి17(ప్రజాజ్యోతి):** టీజీపీఎస్సీ వెల్లడించిన హాస్టల్ వెల్ఫేర్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన పొనుగోటి హరీష్ 199.16 మార్కులతో జోన్ స్థాయిలో 37వ ర్యాంక్ హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైయ్యాడు. అలాగే త్రిపురారం మండలంలోని సత్యంపాడు తండా గ్రామానికి చెందిన మెగావత్ కవిత రాష్ట్రంలో 329వ ర్యాంక్ లోహస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైయ్యారు. దీంతో బంధువుల, స్నేహితులు , హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

**ట్రాఫిక్ ఎస్.ఐ సాయిరాం**




**సూర్యాపేట టౌన్,మార్చి 17(ప్రజాజ్యోతి):** వాహనదారులందరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.స్థానిక బస్టాండ్ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకున్నా, వేగంగా నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు.వాహనదారు లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,నిబంధ నలు అతిక్రమించ రాదని,సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు.వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,త్రిపుల్ రైడింగ్,వాహనాలకు అదనపు సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

**ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, పానుగోతు ఛత్రునాయక్**




**గరిడేపల్లి,మార్చి 17(ప్రజాజ్యోతి):** విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించాలని గరిడేపల్లి ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు పానుగోతు ఛత్రు నాయక్ అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేశారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9వ,10తరగతి విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటుచేసిన మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ నజీర్

**కోదాడ టౌన్, మార్చి 17 ( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ ది ఇన్వెస్టిగేషన్ పట్టణం బాలికల గురుకుల మైనార్టీ పాఠశాలయందు రెండువందల యాభై మంది ముస్లిం సోదరి సోదరీమణులకు ఇఫ్తార్ అల్పాహారం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం నెలపొడుపుతో ప్రారంభమై తమ ఇష్ట దైవానికి గాను ముప్పై దినములు వారి వారి కుటుంబాలలో చిన్న పెద్దలు అందరూ ఉపవాసం ఉంటూ రోజుకు ఐదుసార్లు నమాజు చేస్తూభక్తి పరవశంతో ఉంటారని అన్నారు. మూడోవారం పదహారోవ దినం ఉపావసంలో కొనసాగుతూన్న ముస్లిం వ్యక్తులకు నేడు 250 మంది చిన్నారులకు ఇఫ్తార్ పార్టీనీ ఏర్పాటు చేయడం



ఎంతో ఆనందంగా ఉందన్నారు రంజాన్ సందర్భంగా అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

# కాలుష్య జలాలను సేకరించిన పిసిబి అధికారులు





**చౌటుప్పల్ మార్చి 17 ( ప్రజాజ్యోతి) :** దండు మల్కాపూరం రెవిన్యూ పరిధి లోని వల్లభ మిల్క్ ప్రోడక్ట్ కంపెనీ ని సోమవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులు తనిఖీ చేశారు. వ్యర్థ రసాయనలతో కూడిన నీటి ని వల్లభ మిల్క్ ప్రోడక్ట్ కంపెనీ యాజమాన్యం బహిరంగ ప్రదేశాలలో వదులుతున్నారని ఆరోపిస్తూ తూప్రాన్ పేట గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీసీబీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) వెంకన్న సిబ్బందితో కలిసి వల్లభ మిల్క్ ప్రోడక్ట్ కంపెనీ లో శాంపిల్స్ సేకరించారు. పీసీబీ అధికారుల వెంట మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్, స్థానిక మాజీ సర్పంచ్లు చక్రం జంగయ్య, ఆల్మసి పేట కిష్టయ్య, గ్రామ ప్రజలు చెంచల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సిఐకి సన్మానం





**కోదాడ టౌన్ మార్చి 17 ( ప్రజాజ్యోతి):** కోదాడ పట్టణ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన శివ శంకర్ ను బిజెపి నాయకులు జల్లా జనార్దన్ రావు. ఆధ్వర్యంలో సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన వెంకటేష్ బాబు కథగోజు నాగేంద్ర చారి, ఆర్ఎస్ఎస్ అంబటి సుధాకర్ రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# చివ్వెంల మండల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనఖీ

**చివ్వెంల మార్చి 17(ప్రజా జ్యోతి):**



సోమవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ చివ్వెంల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనఖీ చేసి పలు రికార్డులు ఫైల్స్ వ రి శీ లిం చా ర ు. ఈ సందర్భంగా పరశీలించి యస్.ఐ కు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ లో వచ్చే ఫిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడాలని పెద్ద వారిని,మహిళను గౌరవించాలని,వారికి ఇబ్బంది కలుగ కుండ సత్వర న్యాయం చేయాలని,రోడ్డు భద్రత,సైబర్ మోసాలు,డ్రగ్స్ నిర్మూల సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఇతరులను చైతన్య పరచడంలో ముందుండాలి సందర్భంగా తెలియజేశారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని సన్మానించిన మీలా మహదేవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 17(ప్రజాజ్యోతి):**



రాష్ట్రంలోని అతిపెద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కొప్పుల వేణారెడ్డిని సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు సుధా బ్యాంక్ డైరెక్టర్ కక్కిరేని చంద్ర శేఖర్ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కు వద్ద జరగబోయే మహాధర్నాను విజయవంతం చేయాలి

**గరిడేపల్లి టౌన్ అధ్యక్షుడు జంజనం కోటేశ్వర్ రావు**



**గరిడేపల్లి,మార్చి 17(ప్రజా జ్యోతి):** మార్చి 21 హైద్రాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరగబోయే భవన నిర్మాణ కార్మికుల మహాధర్నా ను విజయవంతం చేయాలని గరిడేపల్లి టౌన్ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామం లో గరిడేపల్లి టౌన్ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగినది. తెలంగాణ బిల్డింగ్,అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికుల సమస్యల పరిష్కారానికి జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని, పోరాడటం భవన నిర్మాణ కార్మికులకు కొత్తేమీ కాదనీ, పోరాడితే పోయేది బానిస సంకెళ్లు తప్ప ఏమీ లేదనీ అన్నారు.అంతే కాకుండా సమస్యల సాధన కోసం పోరాటమే ఒక ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాష మస్తాన్, నాగుల్ మీరా,శ్రీదేవి,భద్రమ్మ, లక్ష్మమ్మ,వెంకటమ్మ,భూలక్ష్మి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మార్చి 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సమాజంలో అత్యున్నత స్థానం సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలని, ఇందుకు ముందే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని, ఆ లక్ష్యం సమాజంలో అత్యున్నత స్థానం అయి ఉండాలని, దాన్ని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులను ప్రోత్సహించారు. పదవ తరగతి జీవితంలో అన్నింటికీ పునాది వంటిదని, అందువల్ల రానున్న పదవ తరగతి పరీక్షలను సవాల్ గా తీసుకొని రాయాలని చెప్పారు. ప్రతి గంట, ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా సమయాన్ని వృధా చేసుకోకుండా చదవాలన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, అలాగే స్మార్ట్ వర్క్, హార్డ్ వర్క్ రెండింటిని చేయాలని సూచించారు. పరీక్షలను బాగా రాసి 10/10 జీపీఏ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంఘిక సంక్షేమ ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, ట్రైనర్లు ఈ ప్రేరణ తరగతుల కార్యక్రమానికి తదితరులు హాజరయ్యారు.

### ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు మద్దతు తెలిపిన

## సిపిఎం నాయకులు, గిరిజన జర్నలిస్టుల సంఘం నాయకులు



**మఠంపల్లి మార్చి 17 ప్రజా జ్యోతి:** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యే వరకు ఉద్యోగ ఫలితాలను,నియామకాలు నిలిపివేయాలని కోరుతూ మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు ఎనిమిదవ రోజు కొనసాగాయి.ఈ నిరసన దీక్షలకు సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య పాండు నాయక్, గిరిజన జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవీందర్ నాయక్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ ఉద్యోగ ఫలితాలను,నియామకాలు విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, స్వార్థ పర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయులు, ఎంఎస్పి మండల అధ్యక్షుడు కస్తాల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బచ్చలకూరి నాగబాబు, గుండెపంగు సురేష్,సైదులు,చెడపంగు జోజి, తదితరులు పాల్గొన్నారు.

# కంటి శస్త్ర చికిత్సల కోసం బయలుదేరిన ఐదవ బస్సు




**నాంపల్లి,మార్చి,17(ప్రజా జ్యోతి):** మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో కొన్ని వందల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్లు చేయించిన విషయం పాఠకులకు తెలిసిందే..మార్చి 9,10న మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. సర్జరీకి ఎంపికైన వారిని విడుతల వారీగా నాలుగు బస్సులను పంపించడం జరిగిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం నాంపల్లి మండలం నుంచి ఐదవ బస్సు కంటి శస్త్ర చికిత్స ఆపరేషన్లకు హైద్రాబాద్ లోని శంకర ఐ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టౌన్ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ము బిక్షం ,సుంకిశాల మాజీ సర్పంచ్ కలకొండ దుర్గయ్య, టీపీ గౌరారం మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోరె కిషన్, గాదేపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ చైర్మన్ ఎం ఏ.ఫహీం

### చిన్నారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**భువనగిరి,రూరల్ మార్చ్ 17(ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ స్టేట్ ఫుడ్ చైర్మన్ ఎంఏ,ఫహీం అంగన్వాడీ ప్రాజెక్ట్ లో భాగంగా ఆలేరు మండల కేంద్రం లో భాగంగా 3,బహదూర్ పేట,భువనగిరి ప్రాజెక్టులోని రాయగిరి, అనంతారం,అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని తల్లులతో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల యొక్క పెరుగుదల అనేది చాలా ముఖ్యమైందని వారి అభివృద్ధికి బాలామృతం ముఖ్య,పాత్ర పోషిస్తుందని తెలిపారు.బాలామృతం పిల్లల్లో ఇష్టపడుటకు ఇంకా ఏమేమి అవసరం అని ,బిడ్డ పెరుగుదలకు తల్లులకు కానీ ఇంకా,ఏమైనా అవసరతలు ఉన్నాయని అడిగి తెలుసుకు న్నారు అంగన్వాడి కేంద్రంలో వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు.కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి,కేంద్రంలో మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం చర్య తీసుకుం టుందని , పిల్లలకు అవసరమైన యూని ఫార్మ్, ప్రీస్కూల్ పుస్తకాలు, అవసర మైన టేబుల్లు మ్యాట్ అందిం చామని ఈ సందర్భం గా మాట్లాడారు.ఈ కార్య క్రమంలో భువనగిరి గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ ఆర్డిఓ కృష్ణారెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

# కోచింగ్ లేకుండానే రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన ఎం. కవిత



**మిర్యాలగూడ, మార్చి 17,( ప్రజాజ్యోతి ):** ఇలాంటి కోచింగ్ లేకుండానే గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలతోటే కుస్తీ పట్టి రాష్ట్రస్థాయిలో జనరల్ కేటగిరిలో 329, ఎస్ టి కేటగిరిలో నెంబర్ వన్ ర్యాంకును సాధించింది మెఘావత్ కవిత.టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ వన్,టూ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణం లోని మేరెడ్డి రాంచంద్ర రెడ్డి స్మారక గ్రంథాలయంలో చదివిన మేఘవత్ కవిత రాష్ట్ర స్థాయిలో 329వ ర్యాంక్, ఎస్టీ కేటగిరి లో నెంబర్ వన్ ర్యాంక్ సాధించి ఉద్యోగా నికి ఎంపిక అయింది. త్రిపురారం మండలం వస్రాంతండా పరిధిలోని నడిమి తండాకు చెందిన కవిత గత కొంత కాలంగా ఎటువంటి కోచింగ్ లేకుండా స్వతహాగా ప్రిపేర్ అయి ఉద్యోగం సాధించా రు.కవిత ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు గిరిజన గురుకుల పాఠశాలఇబ్రహీంపట్నం,ఇంటర్ అరవింద కళాశాల, డిగ్రీ సమత కళాశాల,పీజీ శాంతినికేతన్ కళాశాల మిర్యాలగూడలో పూర్తి చేశారు.కవిత రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించ డం పట్ల బంజారాఉద్యోగు ల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ బహుకరణ

**పెన్ పహాడ్ మండలం మార్చి 17 (ప్రజా జ్యోతి):.** పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఈఓ చంద్రశేఖర్ రాజు మండలంలోని 11 ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు 320 మందికి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పౌచులు, స్కేలు, ఎరసరు ,షార్ప్నరు బహుకరించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు ప్రశాంతంగా రాసి మంచి మార్కులు సాధించి మండలానికి మంచి పేరు తేవాలని వారు విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి పాల్గొని గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రిని అందిస్తున్నందుకు వారికి మండల విద్యాశాఖ తరఫున అభినందనలు తెలియజేశారు .ఈ



కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ,ఏఎన్ఎం వీరమ్మ ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి అర్ పి లు సైదయ్య ,వహీద్ ,నాగు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న మూడు క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత





**కోదాడ టౌన్, మార్చి 17 (ప్రజా జ్యోతి):**పిడియస్ బియ్యాన్ని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ రూరల్ ఎస్సై ఎం అనిల్ రెడ్డి అన్నారు. సోమవారం రామాపురం క్రాస్ రోడ్ లో అనంతగిరి మండలం తమ్మర బండ పాలెం కు చెందిన సుల్తాని రాము చిలుకూరులో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఆటోలో ఆంధ్రాకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ రామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అంగరంగ వైభవంగా రాములోరి రథోత్సవ వేడుకలు



**నాగారం మార్చి 17 ప్రజా జ్యోతి.**నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కొలువై రెండో భద్రాద్రి గా పేరొందిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ ద్వారం నుండి ధ్వజ స్తంభం వరకు రథంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో గోవింద నామ స్మరాలు చేస్తూ రథాన్ని లాగి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్యులు కూరేశం సంతోష్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు



**పాలకవీడు మార్చి 17 (ప్రజా జ్యోతి ):)**
పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాలోత్ మోతిలాల్ నాయక్, సోమవారం పలువురి నూతన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వెచ్చాల శ్రీకాంత్ అంబటి శేషు, అల్లా ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ గ్రామంలో ఘనంగా 25వ బొడ్రాయి వార్షికోత్సవం




**కోదాడ టౌన్ ,మార్చి 17 (ప్రజా జ్యోతి):**కోదాడ మండల పరిధి లోని పాత గుడిబండ గ్రామంలో 25వ బొడ్రాయి స్థాపిత వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన జలాభిషేకం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపు ఎలమర్తి జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ కోదాడ కోదాడ పిఏసిఎస్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, నవరొత్తంరెడ్డి, ఇర్ల వెంకట్రాంరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, చింత సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల వెంకట నర్సిరెడ్డి, వంక వెంకట్ రెడ్డి, మట్ట కృష్ణారెడ్డి, గాయం వీరారెడ్డి,తూమాటి రాఘవరెడ్డి, ఇర్ల నారపురెడ్డి, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు నీటి సరఫరాకు పరిమితమైన జన్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాల








**పాలక వీడు, మార్చి 17(ప్రజా జ్యోతి ):**
పాలకవీడు మండలం లోని జాన్ పహాడ్ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల నందు డెక్కన్ సిమెంట్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసినటువంటి రక్షిత మంచినీటి పథకం ఆర్ ఓ ప్లాంట్ ఒక్కరోజుకే పరిపితమయినది. ఒక్కరోజు నడిచిన ప్లాంట్ మరుసటి రోజునుంచి మూత పడటం జరిగినది.గత మాజీ చైర్మన్ డెక్కన్ సిమెంట్ యాజమాన్యం తో మాట్లాడి ఒప్పించి ప్లాంట్ నిర్వహించడం జరిగినది. ఇప్పుడు మూత పడటం తో ఎవరు పట్టించుకోని పరిస్థితి మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోజు ఒక కిలోమీటర్ల దూరం లో వున్నా ప్లాంట్ దెగ్గరకు వెళ్లి మంచి నీటిని తెచ్చుకోవటం జరుగుతుందని గ్రామ ప్రజలు అంటున్నారు.

# యువత బాధ్యతగా ఉన్నప్పుడే రాష్ట్ర ఆర్థిక స్థితి ముందడుగు వేస్తుంది

## -రాష్ట్ర ఆర్థిక స్థితి యువత భుజస్కంధాలపైనే ఉంది

## - ఆర్థిక స్థితి పై జాతీయ సదస్సులో ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం




మిర్యాలగూడ, మార్చి 17,( ప్రజాజ్యోతి ):రాష్ట్రం ఆర్థికంగా ముంద డుగు వేయాలంటేయువత తమ బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాలని, రాష్ట్ర ఆర్థిక భవిష్యత్ నిర్ణేతలు వారేనన్నారు ప్రొఫెసర్ ఇ. పురుషోత్తం . కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానాచార్యులు డా. ఎస్. ఉపేందర్ అధ్యక్షతన ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగ%శ%మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న "గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్ %-% ప్రాస్పెక్ట్స్ అండ్ చాలెంజెస్" అనే అంశం పై జరుగుతున్న రెండురోజుల జాతీయ సదస్సులో భాగంగా సోమవారం మొదటిరోజు కార్యక్రమం లో ముఖ్యవక్తగా పాల్గొన్న ఆయన సదస్సునుద్దేశించి మాట్లాడుతూ నూతన అభివృద్ధి విధానాలు, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు, మరియు ఆర్థిక సంక్షోభాల పరిష్కా రాలపై ప్రసంగించారు. తెలంగాణా ఎకనామిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫేసర్ ముత్యం రెడ్డి ఆర్థిక విధానాలలో సోషలిజం మరియు మార్కెట్ ఎకానమీ మధ్య వ్యత్యాసం, వాటి ప్రయోజనాలు, మౌలిక భేదాలు, మరియు సామాజిక సామాన్య అభివృద్ధిగురించి తెలియజేసారు. ఆచార్య నాగార్జునవిశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ తెలం గాణా ధనిక రాష్ట్రమేకాని, ప్రజలు బీదలుగా మారదా నికి కారణాలను విశ్లేషించు కోవాలని, నేటి తెలంగాణా యువత ప్రతీ విషయంలో అనాసక్తతను కనబరిచి, నిర్వీర్య స్థితిలోకి వెళ్తోందన్నారు.వారి అసమర్థత రాష్ట్ర ఆర్థిక స్థితిని దిగజారుస్తోందని, యువత ఆర్థిక కార్యకలా పాలలో పాల్గొని రాష్ట్ర ఆదాయ మార్గాన్ని పెంచే విధంగా ఆలోచించాలని సూచించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని తెలంగాణా విశ్వవిద్యా లయ ప్రొఫెసర్ ఎ. పున్న య్య పేర్కొన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ విజిటింగ్ ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ ఆర్థిక నిర్వహణ, ఆర్థిక సంస్కర ణలు, ఆర్థిక ప్రగతి తర్కా నికి లోబడి ఉంటుంద న్నారు. నూతన ఆర్థిక వ్యూహాలు, వాటి ప్రభావం, ప్రజల జీవన ప్రమాణాలపై ఆర్థిక విధానాల విశ్లేషణ, కొత్త వ్యూహాల అవసరం, ఆర్థిక విధానాలు సాధికారత వృద్ధిలో ఎలా బలపడుతాయనే విషయాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎస్. రాములు ప్రసంగిం చారు.ఈ సదస్సులో దేశంలోని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలు, విద్యావేత్త లు మరియు పరిశోధకులు పాల్గొని తమ పరిశోధన లతో పాటు ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, వినియోగం, మౌలిక సదుపాయాలు మరియు మానవ వనరుల కు సంబంధించిన వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం "ఆర్థిక సమతు ల్యత, వ్యవస్థల మెరుగు దల, ఆర్థిక వృద్ధి, ప్రపంచ మార్కెట్ల ప్రభావం, మార్కెట్ దిశలు అని కార్యక్రమ నిర్వాహకులు డా. నరేష్ పేర్కొన్నారు.ఈ సదస్సులో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో బోత్తల పాలెం గ్రామంలో అభివృద్ధి పనులు



పాలక వీడు, మార్చి 17(ప్రజా జ్యోతి ):సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బోత్తలపాలెం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వేగంగా అభివృద్ధి పనులు ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల క్రింద. 10 లక్షల రూపాయలతో బోత్తల పాలెం గ్రామంలో సీసీ రొడ్డు నిర్మాణ పనుల శంకు స్థాపనకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేసిన మాజీ సమితి అధ్యక్షులు సామల శివారెడ్డి, ఈ సందర్భంగా పిఏసిఎస్ డైరెక్టర్ కీతా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి పనులకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు,మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్,మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వి బాబు,మాజీ వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు, బైరెడ్డి జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, అందే రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తి రాంబాబు, వల్లపు దాసు వీరబాబు, మాజీ సర్పంచ్ భోగాల వీరారెడ్డి, కె అనంత ప్రకాష్ ఆర్లపూడి వీరభద్రం, మదనాచారి,రామనరసిరెడ్డి, అత్తి సైదయ్య, నాగేందర్ రెడ్డి, సూ రోజు రవీంద్ర చారి,చిన్న మట్టయ్య, నరేష్,టి లక్మయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూసివేసిన ప్రైవేటు పాఠశాలల రికార్డులు ఈనెల 20 లోపు అందజేయాలి

## గుర్తింపు లేని పాఠశాల నడిపితే క్రిమినల్ కేసులు నమోదు

## - మండల విద్యాశాఖ అధికారి బాలు నాయక్



మిర్యాలగూడ, మార్చి 17,( ప్రజాజ్యోతి ): ప్రభుత్వ నిబంధనల మేరకు గుర్తింపు లేని పాఠశాలలను నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు మండల విద్యాశాఖ అధికారి బాలు నాయక్. సోమవారం స్థానికంగా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి 2024-2025 విద్యా సంవత్సరం వరకు మూతబడిన ప్రైవేటు పాఠశాలల రికార్డ్స్ మొత్తాన్ని ఈనెల 20 వరకు ఎంఈఓ కార్యాలయంలో అందజేయాలని ఆయా పాఠశాలల యాజమాన్యా లను ఆదేశించారు. మూతబడిన పాఠశాలల పేరిట నకిలీ ధ్రువీకరణ పత్రాలు తయారు కాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మూతబడిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం అన్ని రికార్డులను ఎంఈఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అనుమతి లేని పాఠశాలలు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు.

# ఎల్ ఆర్ ఎస్ చెల్లించిన వారికి 25% రిబెట్ పథకానికి ప్రజల నుండి మంచి స్పందన

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ మార్చి 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల



రెగ్యులరైజేషన్ కోసం ఈ నెల 31 లోగా ఎల్ ఆర్ ఎస్ చెల్లించిన వారికి ప్రకటించిన 25% రిబెట్ పథకానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నది. ఈ మేరకు సోమవారం నల్గొండ మున్సిపల్ పరిధిలో 4 లబ్ధిదారులు ఎల్ఆర్ఎస్ చెల్లించి 25% రిబేటు పొందారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఛాంబర్ లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై ప్రకటించిన 25% రిబేటు స్కీమును సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు కేవలం 13 రోజులు మాత్రమే మిగిలి ఉందని తెలిపారు. ఎల్ఆర్ఎస్ చెల్లింపు కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా సందేహాలను తీర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

# హామీలు అమల్లో ప్రభుత్వం విఫలం...

## దీక్షను ప్రారంభించిన ములకలపల్లి రాములు

నడిగూడెం ,మార్చి 17 ప్రజాజ్యోతి:

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సంక్షేమ పథకాల పేరుతో అనేక వాగ్దానాలు చేసి వాగ్దాన అమల్లో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన సామూహిక నిరాహార దీక్షను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 15 మాసాలు పూర్తయిన ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు జరగలేదని ఆయన విమర్శించారు మాటలు కోటలు దాటుతున్న చేతలు మాత్రం గడప దాటడం లేదని ఆయన విమర్శించారు ప్రజా పాలన పేరుతో గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక చేయకుండా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయటం అన్యాయమని అన్నారు పథకాలకు దరఖాస్తులు పెట్టి నెలలు గడుస్తున్న పథకాలు ఇవ్వటం లేదని ఆయన అన్నారు మహాలక్ష్మి, గృహ జ్యోతి గృహలక్ష్మి రైతు భరోసా రైతు రుణమాఫీ రైతులకు బోనస్ ఇలాంటి పథకాలు ప్రకటించి నేటికీ అమలు పరచకపోవడం చాలా అన్యాయమని ఆయన అన్నారు మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో సమస్యలు




ఎదురవుతున్నాయని సాగునీరు త్రాగునీరు అంతరగడ్డ రోడ్లు లింకు రోడ్లకు పేరుతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పథకాల అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు ఒక దీక్ష కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె సైదా మండల కమిటీ సభ్యులు మల్లెల వెంకన్న వీరబోయిన సైదులు శాఖ కార్యదర్శి అనంతయ్య వీరబాబు పప్పుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గురువులు బోధనతోపాటు నైతిక విలువలు నేర్పాలి

## ఉపాధ్యాయులే విద్యార్థు లకు మార్గదర్శకులు - వార్షికోత్సవ సభలో డీఎస్పీ రాజశేఖర్ రాజు




**మిర్యాలగూడ, మార్చి 17,( ప్రజాజ్యోతి):** పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు నేర్పాలని, ఈ విషయంలో ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకు లని అన్నారు మిర్యాల గూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు.సోమవారం పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ను ప్రధానోపాధ్యాయులు ధీరావత్ ధర్మా నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మండల విద్యాధికారి బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాఠశాల ఏఐపిసి చైర్మన్ భవాని లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతికకార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకు న్నారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో ఇంత పెద్ద కార్యక్రమము నిర్వహించడం పై ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకుఉపాధ్యాయులే మార్గదర్శకులు అన్నా రు. ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ మాట్లాడు తూ విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాను అధిరో హించాలని కోరారు. మండల విద్యాధికారి బాలునాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కష్టపడాలని అన్నారు . ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతు లను, సర్టిఫికెట్స్ అందజే శారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావుర్యానిత జ్యోతి,ధనలక్ష్మి,అశ్విని,స్పందన,వెంకటరమణారెడ్డి,బెబిరాణి,వినోద,కాంతయ్య,పద్మావతి,కరుణాకర్,జానయ్య,జంగయ్య,లక్ష్మయ్య,స్వామి,మీనా,భవానిసీమా,నస్రీన్,రేణుక,పేరయ్య తదితరులు పాల్గొ న్నారు.

# భిన్నత్వంలో ఏకత్వం చాటి చెప్పుతూ విరాళం అందజేసిన ముస్లిం దాత

## -శ్రీరాముని ఆలయ నిర్మాణానికి రూ.60వేలు విరాళం



**నాంపల్లి,మార్చి,17(ప్రజాజ్యోతి):**నల్లగొండ జిల్లా నాంపల్లి మండల ప్రజలు భిన్నత్వంలో ఏకత్వం పాటిస్తారని మరోసారి రుజువు చేశారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం పనులు జరుగుతున్నాయి. లౌకిక రాజ్యంగా ఉన్న భారతదేశ సంప్రదాయం ప్రకారం పరమత సమానాన్ని పాటిస్తూ ఇస్లామతానికి చెందిన మతస్థుడు హిందూ దేవాలయానికి భారీ విరాళం ప్రకటించి, మనుషులంతా ఒక్కటేనని చాటిచెప్పారు. ఇలాంటివి భవిష్యత్తులో ఎన్నో జరగాలని భారతీయులందరూ ఒకటిగా కలిసి ఉండాలని సమాజానికి తెలిపారు.ఈ ఆలయ నిర్మాణానికి మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన మహమ్మద్ రావుఫ్ చోటే చికెన్ సెంటర్ శ్రీరాముని దేవాలయ నిర్మాణ సహాయార్థంలో భాగంగా తన వంతు సాయంగా రూ.60,000 వేలు భారీ విరాళంగా దేవాలయ కమిటీకి అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు విరాళం దాతకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ నిర్మాణ పనులు శ్రీరామనవమి పండుగ వరకు వేగవంతంగా పూర్తి చేసి, పండుగ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని దేవాలయ కమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ చైర్మన్ కోట రఘునందన్ ,కమిటీ సభ్యులు అలంపల్లి ఆనంద్ కుమార్, సంఘం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు, గణేష్, భరతయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: జిట్టా నగేష్



**చిట్యాల మార్చి 17(ప్రజా జ్యోతి):**ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించి, వారి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల మండల యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం నాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్ల వేతనాలు పెంచి, రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్ హాజరై ఆశా వర్కర్ల ధర్నా కు మద్దతు తెలిపారు.అనంతరం తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ ( సిఐటీయు) మండల అధ్యక్షురాలు గంగుల జయమ్మ, కార్యదర్శి పోశబోయిన సైదమ్మ, నాయకులు యస్ పుష్పలత,కె భాగ్యమ్మ,బి లక్ష్మి, రేణుక,వి సైదమ్మ,సిఐటియు నాయకులు రాములు, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**హాలియా,మార్చి 17(ప్రజా జ్యోతి):** మండలంలోని చింతగూడెం గ్రామంలో యాదవుల కులదైవం గంగమ్మ తల్లి జాతర సందర్భంగా నల్లగొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ సోమవారం గ్రామానికి విచ్చేసి బైరెడ్డి కోటిరెడ్డి తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగమ్మ తల్లి దీవెనలతో ఈప్రాంత ప్రజలు పాడిపంటలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.కార్యక్రమంలో మందడి సుధాకర్ రెడ్డి,కూరాకుల సైదులు, కూరాకుల సత్యనారాయణ, బూడిద గోవిందు యాదవ్, కూరాకుల సోమరాజు,పిల్లి రవి,పిల్లి కొండల్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# పదవ తరగతి పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి

**నల్గొండ మార్చి 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల నిర్వహణ విషయమై ఇదివరకే అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు 105 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలను 3 ప్రైవేటు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 18666 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మరోసారి పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ను, అలాగే పదవ తరగతి పరీక్ష కేంద్రాల జాబితాను విద్యార్థులు, తల్లిదండ్రుల ఉపయోగార్థం విడుదల చేశారు.

# వెంకన్న సన్నిధిలో.. లక్ష్మన్న

## శ్రీవారి ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ దంపతులు



**మిర్యాలగూడ,మార్చి 17,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) దంపతులు సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం నందు కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శించుకున్నారు. శ్రీవారి ఆశీస్సులతో మిర్యాలగూడ యోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, రైతులు పాడి పంటలతో విరాజిల్లాలని కోరుతూ స్వామివారికి తలనీలాలు సమర్పించారుఅనంతరం వివిఐపి కోటాలో స్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ం

# సన్నీ యాదవ్ బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలి



**తుంగతుర్తి, మార్చి 17, (ప్రజా జ్యోతి):**సోషల్మీడియ ప్లాట్ఫామ్స్ లో నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా సన్నీ యాదవ్ అలియాస్ సందీప్ అను వ్యక్తి బెట్టింగ్స్ యాప్స్ ని ప్రమోట్ చేస్తూ యువతను బెట్టింగ్స్ కి అలవాటు చేస్తున్నాడని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీను అన్నారు. సోమవారం సిఐ విలేకరులతో మాట్లాడుతూ...తనను అనుసరించే వ్యక్తులను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడం వలన అమాయకమైన యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇలాంటి బెట్టింగ్ యాప్ వల్ల ఎవరైనా బాధితులు ఉన్నచో అట్టి ఆధారాలు తీసుకొని వచ్చి నూతనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాల కార్యాచరణ

**బాయ్స్ హై స్కూల్ కోదాడలో పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాల కార్యచరణలో భాగంగా సబ్బు తయారీ విధానం ప్రదర్శన**

**కోదాడ టౌన్ ,మార్చి 17 (ప్రజా జ్యోతి):**సోమవారం నాడు బాయ్స్ హై స్కూల్ కోదాడ యందు సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్ . దేవరాజు సారధ్యంలో పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా సబ్బు తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాలలో సైన్స్ విభాగం ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్బు తయారీ చేతుల పరిశుభ్రత వాషింగ్ మెటీరియల్ క్లీనింగ్ డిటర్జెంట్స్ తయారు చేయడంలో మేలుకోలను ప్రత్యక్షంగా నేర్పడాన్ని జిల్లా సైన్స్ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు డి. మార్కండేయ సైన్స్ విభాగం




ఉపాధ్యాయులు ఈ.శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య, హేమలత, రాణి, సునీల, అశోక్ గౌడ్, ముక్తార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు డిమాండ్లపైతహసీల్దార్ కు ఆశాల వినతి




**దామరచర్ల, మార్చి 17,( ప్రజాజ్యోతి ):**దామరచర్ల మండల కేంద్రంలోని ఆశా వర్కర్లు న్యాయమైన తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తాహాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్,ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి లు మాట్లాడుతూ 2023 లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె సందర్భం గా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రాజు కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారన్నారు.ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామ ని, 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్,సెలవులు ఇస్తామన్న డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆశాలకు ప్రస్తుత సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ,ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు.ఆశాల 18 రకాల తో కూడిన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ 21 వ తారీకు అన్ని పిహెచ్సి లలో డాక్టర్ల కి సమస్యలతో కూడిన ప్లే కార్డుల ప్రదర్శన, 19 న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు,మార్చి 24న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఈ కార్యక్రమానికి వేలాది ఆశలు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సిఐటియు సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని, ఆశా మండల కమిటీ సభ్యులు జయమ్మ ,ఇందిరా, శ్రీదేవి ,గౌస్య జె. పద్మ , సరిత, సైదమ్మ తదితరు లు పాల్గొన్నారు.

# ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

**-పంట రుణమాఫీ చేయాలి -విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలి**

**- నష్టపరిహారంగా రూ.30వేలు చెల్లించాలి- కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వాసిపాక ముత్తి లింగం**




**నాంపల్లి,మార్చి,17(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం పల్లేటి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. సోమవారం నాంపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎండిపోయిన వరి పంట సాగు రైతులని రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం కింద రూ.30వేలు చెల్లించి ఆదుకోవాలన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి, ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు అధిక ఉష్ణోగ్రతలకు బోరు బావులు ఎండిపోవడంతో నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతులకు నష్టపరిహారం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని, నష్టపోయిన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తదనంతరం తెలంగాణ రైతు సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా అందుగుల రాములు, కార్యదర్శిగా పల్లేటి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా దండిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా వాసిపాక ముత్తయ్య, మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, సైదులు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## సుధాకర్ పివిసి ఆధ్వర్యంలో

# పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ



**తుంగతుర్తి, మార్చి 17, (ప్రజా జ్యోతి)ః**సుధాకర్ పివిసి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో సుధాకర్ పివిసి సహకారం తో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుధాకర్ పివిసి వారు పరీక్ష ప్యాడ్ లు అందజేయడం అభినందనీయం అన్నారు.విద్యారంగంలో అక్షర ఫౌండేషన్ చేసే సేవలను కొనియాడారు. కార్యక్రమం లో ఫౌండేషన్ ఉపాధ్యాయక్షులు నరాల తిరుమల రెడ్డి ఉపాధ్యాయులు యాకన్న, పుల్లయ్య, సుజాత, శ్రీదేవి, రమేష్, వెంకట రెడ్డి, సురేందర్, బ్యాలా, కిరణ్, మమత పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు అనూష రెడ్డి**




**నిడమానూరు మార్చి17(ప్రజాజ్యోతి):**

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ఆశా వర్కర్ల సంఘం(సీఐటీయూ) మండల సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం నిడమనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారికి అరవింద్ కు ఆశా వర్కర్లు వారి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు రూ.18 వేలు వేతనం పెంచి వెంటనే అమలు చేయాలన్నారు. ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మండల అధ్యక్షురాలు అనూష రెడ్డి,కార్యదర్శి మమత, ధనమ్మ, సుశీల, సునీత, మౌనిక, సుజాత, తదితరులు, పాల్గోన్నారు.

# పాడి రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మండల తాసిల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న కిసాన్ మోర్చా నాయకులు



**ఆలేరు, మార్చి 17 (ప్రజాజ్యోతి):** పాడి రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధార పంటల పైన ఆధారపడి రైతులు ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమపై ఆధారపడి బ్రతుకుతున్నారని అన్నారు. వారిని ఇబ్బందులకు గురి చేసేందుకు వారికి రావలసిన బకాయిలు రాకపోవడంతో రైతుల బతుకులు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా పాల ఉత్పత్తి జరిగేది ఆలేరు నియోజకవర్గమని, దీంతో పాటు నార్మూల్(మదర్) డైరీ, విజయ డైరీ ఆస్తులను అమ్మకానికి పెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలకు బోనస్ ఇవ్వకుండా ఇప్పటికే ఉన్న రేట్లు తగ్గించిందని అన్నారు. తక్షణమే పాడి రైతులకు బకాయిలు చెల్లించి సబ్సిడీతో పశువులకు దానా బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గడంతో బోరు బావులు ఎండిపోయి వరి పంటలు ఎండిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వరి పంట నష్టం అంచనావేసి ప్రతి రైతుకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిచారు అందించాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, రాబోయే కాలంలో రైతు సమస్యలను పరిష్కరించకపోతే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు భోగా శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు పూల హనుమంతు, ఉపాధ్యక్షుడు మాస పేట రాజు, సురేష్, జిల్లా నాయకులు తోట మల్లయ్య, దశరథ, సుంకరి సృజన్, కళ్లెం రాజు, జాలకు సురేందర్ రెడ్డి, పత్తి రాములు, కంతి శంకర్, మిట్టపల్లి భాస్కర్, సతీష్, నరసింహారెడ్డి, కట్ట అమరేందర్ రెడ్డి, కళ్లెపు యాదగిరి, నాయకులు గాజరాజుల శంకర్ %శ్రీ%, శేషత్వం అమర్, బైరి మహేందర్ గౌడ్, గాజుల సారయ్య, శ్యామల శ్రీకాంత్, కృష్ణమూర్తి, పరశురాములు, స్వామి, వెంకటేష్, రాజు, క్రాంతి, భాస్కర్, భరత్, శివ తదితరులు ఉన్నారు.

# సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

## మృతదేహాలను గుర్తించే పనిలో కేరళ డాగ్స్

**నాగర్‌కర్నూలు,మార్చి17:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు- కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు- వివరించారు.

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు, డీ 1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు- తెలియజేశారు . ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డి-వాటరింగ్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీ-మ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హోల్ మైనర్స్, క్యాడర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, జీఎస్ఐ, బృందాల అధికారులు పాల్గొన్నారు.

# ఓబులాపురం మైనింగ్ కేసు

## బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేత

**హైదరాబాద్,మార్చి17:** ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు- చేసుకున్నట్లు- నివేదిక ఇచ్చారు. గతేడాది జనవరిలో సీబీఐ కోర్టులో సర్వే విభాగం అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేశారు. అయితే, ఆ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్నెళ్ల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన్ను మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. సీబీఐ కోర్టు ఉత్తర్వులను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు ఓఎంసీ కేసును వేగంగా విచారిస్తోందని తెలిపింది. ఈ దశలో సాక్షిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వలేమని స్పష్టం చేసింది. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌లో సరైన కారణాలు కూడా పేర్కొనలేదని తెలిపింది.

# వరికోత కష్టాలు..

**-గ్రామాల్లో వేధిస్తున్న కూలీల కొరత**

**-యంత్రాలకు పెరిగిన అద్దె**

**-వానాకాలం నుంచి తెలంగాణ రాష్ట్రం లో వేల సంఖ్యలో ట్రాక్ మిషిన్లు కొనుగోలు**

**-హార్వెస్టర్ (ట్రాక్)యంత్రాలకు గంటకు రూ. 3వేల500 ధర**

**నిడమానూరు, మార్చి17(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో యాసంగి(రబీ)లో సాగుచేసిన వరి పంట కోతలు ముమ్మరమైయ్యాయి. కూలీల కొరత నెలకొనడంతోపాటు కూలీ ధరలు అధికంగా ఉండటంతో రైతులు వరి కోతలకు హార్వెస్టర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, డిమాండ్ కారణంగా యజమానులు వాటి అద్దె ధరలను కూడా పెంచేశారు. ఓ వైపు పెట్టుబడులు పెరిగి నష్టపోతుండగా.. మరోవైపు కోతల ధరలు పెరగడంతో తమ పరిస్థితి గోరుచుట్టు మీద రోకలిపోటులా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో యాసంగి సీజన్ లో సుమారు వేల ఎకరాల్లో వరి పంట సాగైయింది. వరి పంటలు గత పక్షం రోజుల నుంచి కోతలు మొదలైయ్యాయి. కూలీల కొరత, పెరిగిన కూలీల ధరల కారణంగా రైతులు ఎక్కువగా హార్వెస్టర్లతోనే పంట కోయిస్తున్నారు. గతంతో పోల్చితే హార్వెస్టర్ల యజమానులు వాటి అద్దె ధరలు పెంచేశారు. ప్రస్తుత సీజనులో వరి కోతకు గంటకు రూ.3 వేల నుంచి రూ.3,500 దాకా అద్దె వసూలు చేస్తున్నారు. గతేడాది యాసంగికాలంతో పోల్చితే గంటకు రూ.1000 -1500 దాకా పెరిగిందని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వరి కోతలు కోయడానికి కూలీలు దొరకడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో కోతలకు ఒక్కో కూలి రోజుకు రూ.500 నుంచి 800 వరకు అడుగుతున్నారు. మనుషులతో పంటను కోయిస్తే కూలీ ఖర్చు పెరగడంతోపాటు ఎక్కువ సమయం పట్టే అవకాశముండటంతో రైతులు హార్వెసర్లపైనే అధారపడుతున్నారు. డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగ డంతో అద్దె పెంచకతప్పలేదని యంత్రాల యజమానులు చెబుతున్నారు.

**- రాష్ట్రంలో 10వేలకు పైగానే హార్వెస్టర్లు..**

కోతలు దాదాపు ఒకే సమయంలో మొదలై సుమారు 20-35 రోజుల వరకు కొనసాగుతాయి. రైతులు ఒక్కసారిగా కోతలు ప్రారంభిస్తుండటంతో డిమాండ్ పెరిగి యంత్రాల కొరత నెలకొంటుంది. దీంతో కొందరు ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి హార్వెస్టర్లను తెప్పిస్తూ అధిక ధరలకు అద్దెకు ఇస్తున్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని నిడమానూరు,త్రిపురారం, అనుముల, తిరుమలగిరి (సాగర్) ,పెద్దవూర ,గుర్రంపోడు,మాడ్గులపల్లి, మిర్యాలగూడ,వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మండలాలల్లో ప్రస్తుతం ప్రతిరోజూ 150 -200వరకు యంత్రాలతో వరి కోతలు సాగుతున్నాయి. వీటిలో 100-150మాత్రమే నల్లగొండ జిల్లాకు చెందినవి. మిగిలిన హార్వెస్టర్లు ఇతర రాష్ట్రాల నుంచి రప్పించినవి . ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేలకు పైగా యంత్రాలు వరి పంటలు కోస్తున్నట్లు అంచనా వేశారు.

**-'సేవా కేంద్రం'పై పట్టింపేదీ..**

ఒక్కో హార్వెస్టరు ధర ధర రూ. 20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుంది. వీటి కొనుగోలు సాధారణ రైతులకు భారమే. దీన్ని దృష్టిలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం.. గ్రామాల్లో 'యంత్రాల సేవా కేంద్రం' ఏర్పాటు చేసి యంత్రాలను తక్కువ అద్దెకు ఇచ్చేలా చూడాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటవుతున్నా తెలంగాణలో మాత్రం వాటి గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం యంత్రలక్ష్మి పథకాన్ని నిలిపేయడంతో రైతులకు రాయితీ యంత్రాలను ఇవ్వలేకపోతున్నామని వ్యవసాయ అధికారులు వ్యాఖ్యానించారు.

## ఒక ఎకరం కోతకు రూ.3వేల500..

**నందికొండ లింగారెడ్డి, రైతు, నందికొండ వారిగూడెం గ్రామం, నల్లగొండ జిల్లా**

ఆరు ఎకరాల్లో వరి సాగు చేశా. హార్వెస్టరుకు ఎకరాకు రూ.3000-3500వేలు చొప్పున అద్దె చెల్లించి పంట కోయించాను.పొలంలో బురద ఉంటే వాటి 4వీల్ యంత్రాల యజమానులు ఎకరానికి రూ.3వేల నుంచి రూ.3500 వేల వరకు పైగా వసూలు చేస్తున్నారు. గతేడాది ఎకరా కోతకు రూ.2800 ఉండగా ఈ ఏడు రూ.500 -1000వరకు అదనంగా పెంచారు. దీనికితోడు ధాన్యాన్ని ట్రాక్టరులో పొలం నుంచి ఇంటికి తరలించడానికి ఒక్కో ట్రిప్పునకు రూ.700 చొప్పున చెల్లించుస్తున్నాము.సాగు ఖర్చులు బాగా పెరిగినా ధాన్యం ధర మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వం గిట్టుబాటు ధర పెంచి ఆదుకోవాలి.